

www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY


తెలంగాణ దిక్సూచి

మంగళవారం | 16 | జూన్ | 2026 | పేజీలు: 08


## పిల్లల భద్రతలో
# అలక్ష్యం వద్దు

### సౌకర్యాలపై రాజీ లేదు

### జిల్లా కలెక్టర్ చంద్ర శేఖర్



నల్గొండ టౌన్, అక్షిత న్యూస్ : జిల్లాలో కొత్త విద్యా సంవత్సరం ప్రారంభమైన నేపథ్యంలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ కోరారు. పిల్లల భద్రత విషయంలో నిర్లక్ష్యం చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సోమవారం కలెక్టరేట్ ఛాంబర్ నుంచి నిర్వహించిన జూమ్ సమావేశంలో విద్యా విద్యుత్ , పంచాయతీరాజ్ , సోషల్ వెల్ఫేర్, మైనారిటీ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులుతో మాట్లాడారు. జిల్లాలో విద్యా సంవత్సరం ప్రారంభమైనందున ప్రతి పాఠశాల, హాస్టల్‌లో ..మిగతా 2లో

## గంగన్నగూడలో
# హైలెవెల్ బ్రిడ్జి

### రాకపోకల కష్టాలకు ఇక చెక్

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### రూ.1.25 కోట్ల నిధులతో నిర్మించిన గంగన్నగూడ హై లెవెల్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే

షాద్ నగర్, అక్షిత ప్రతినిధి : రూ.1.25 కోట్ల హెచ్ఎండీఏ నిధులతో నిర్మించిన గంగన్నగూడ హై లెవెల్ బ్రిడ్జిని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, వర్షాకాలంలో గ్రామ ప్రజలు రాకపోకల విషయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ఈ హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణంతో ఆ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించిందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా గంగన్నగూడ గ్రామం నుంచి అనేక గ్రామాలకు రాకపోకలు సాగుతున్న నేపథ్యంలో ప్రజల అవసరాలను గుర్తించి, అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే ఈ పనిని పూర్తి చేయడం జరిగిందన్నారు. ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. నియోజక వర్గంలో ఎక్కడ సమస్యలు ఉన్నా వాటి పరిష్కారానికి కట్టుబడి పనిచేస్తున్నామని, ప్రజా సమస్యల పరిష్కారం మరియు అభివృద్ధే ధ్యేయమని ఎమ్మెల్యే శంకర్ స్పష్టం చేశారు.





## బిడ్డల భవితకు
# రెండు చుక్కలు

### రెండు చుక్కల పోలియో వ్యాక్సిన్ పిల్లల భవితకు బంగారు బాట

### జూన్, 28న 0-5 సంవత్సరాల ప్రతి శిశువుకు రెండు చుక్కల పోలియో మందు వేయించండి

### జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



వనపర్తి అక్షిత ప్రతినిధి : భారత దేశంలో ప్రస్తుతం పోలియో మహమ్మారి లేనప్పటికీ ఆఫ్ఘనిస్తాన్, పాకిస్తాన్ వంటి దేశాల్లో ఇప్పటికీ పోలియో మహమ్మారి ఉన్నందున భారత దేశంలో పోలియో రాకుండా ఉండేందుకు 0-5 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్న పిల్లలకు జూన్ 28న పోలియో చుక్కలు ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే
# పరిష్కరించాలి

### కలెక్టరేట్‌లో ప్రజావాణి

### మొత్తం 73 దరఖాస్తుల స్వీకరణ

### అందిన ప్రతి వినతిని నిర్దిష్ట గడువులో పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ హేమంత్ సహదేవరావు





ములుగు, అక్షిత ప్రతినిధి : ప్రజావాణి కార్యక్రమంలో ఫిర్యాదుదారులు సమర్పించిన దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు ..మిగతా 2లో

## రక్త సేకరణలో
# రెడ్ క్రాస్ టాప్



### మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ రక్తనిధికి ప్రథమ బహుమతి

### గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం

మహబూబ్ నగర్, అక్షిత న్యూస్ : అత్యధికంగా 7323 యూనిట్ల రక్తాన్ని సేకరించిన మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రానికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ బహుమతి లభించింది. ప్రపంచ రక్తదాతల దినోత్సవాన్ని పురస్కరించుకొని హైదరాబాదులోని లోక్ భవన్ సంస్కృతి హాల్‌లో ఆదివారం జరిగిన అవార్డుల పురస్కార ..మిగతా 2లో

## అర్జీలను సత్వరమే పరిష్కరించాలి



**మొదటి పేజీ తరువాయి...**

ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ బోర్డే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 73 దరఖాస్తులు అందాయి. వాటిలో ఇందిరమ్మ ఇండ్లకు సంబంధించి 21, పింఛన్లకు 21, ఇతర శాఖలకు సంబంధించిన 31 దరఖాస్తులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణిలో అందిన ప్రతి దరఖాస్తును వ్యక్తిగతంగా పరిశీలించి సంబంధిత శాఖలకు వెంటనే పంపించడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం అన్ని దరఖాస్తులను ప్రజావాణి పోర్టల్‌లో నమోదు చేసి, దరఖాస్తుదారులకు కంప్యూటరైజ్డ్ రశీదులు అందజేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రజావాణిలో దరఖాస్తు చేసిన వారు తమ వినతి స్థితిగతులను కంప్యూటర్ రశీదు ద్వారా ఎప్పటికప్పుడు తెలుసుకోవచ్చని తెలిపారు. ప్రజల సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని నిర్దిష్ట కాల పరిమితిలో పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో జవాబుదారీతనంతో వ్యవహరించాలని, ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంపత్ రావు, డీఆర్‌ఓ రవి కుమార్, ఆర్డీవో కృష్ణవేణి, వివిధ శాఖల జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రక్త సేకరణలో రెడ్ క్రాస్ టాప్



**మొదటి పేజీ తరువాయి...**

ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా హాజరైన రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల చేతుల మీదుగా రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ పుర స్కారం అందుకున్నారు.

2025-26 సంవత్సరంలో స్వచ్ఛంద రక్తదానం, రక్త మార్పిడి సేవలలో అందించిన విశేష కృషికి గుర్తింపుగా, అదే విధంగా అత్యధికంగా 7323 యూనిట్ల రక్తాన్ని సేకరించిన మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ రక్త కేంద్రంకు ప్రథమ స్థానం" అవార్డు దక్కింది. గత 24 ఏళ్లుగా రక్త సేకరణలో మహబూబ్ నగర్ రెడ్ క్రాస్ రక్త నిధి కేంద్రం అగ్రస్థానంలో నిలుస్తూ అవార్డు లను అందుకుంటుంటుందని రెడ్ క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ పేర్కొన్నారు. కాగా సంస్థాగత పరంగా అత్యధిక రక్త యూనిట్లను అందించిన జడ్చర్లలోని ఎల్ అండ్ టి నిర్మాణ నైపుణ్యాల శిక్షణ సంస్థ ప్రిన్సిపాల్ దీపక్ శర్మ గవర్నర్ చేతుల మీదుగా పురస్కారం అందుకున్నారు. గవర్నర్ తో పాటు రెడ్ క్రాస్ రాష్ట్ర చైర్మన్ దాన కిషోర్, సెక్రటరీ జనరల్ శ్రీరాములు, డి జి పి ( లా అండ్ ఆర్డర్స్ ) మహేష్ భగవత్ అవార్డులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర రెడ్ క్రాస్ కోశాధికారి ఓఎస్ రెడ్డి, మహబూబ్ నగర్ జిల్లా జూనియర్ రెడ్ క్రాస్ సమన్వయ కర్త లయన్ అశ్విని చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లల భద్రతలో అలక్ష్యం వద్దు

**మొదటి పేజీ తరువాయి...**

విద్యార్థులకు అవసరమైన అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండేలా చూడాలని ఆదేశించారు.

వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పాఠశాలలు, హాస్టళ్లలో విద్యుత్ వైరింగ్, ఫ్యాన్లు, బల్బులు, ఎర్తింగ్ వ్యవస్థ, డిజిటల్ బోర్డులు, కంప్యూటర్ గదులు, తాగునీటి సదుపాయాలను పూర్తిగా తనిఖీ చేయాలని సూచించారు. గోడలు తడిగా ఉన్న చోట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, విద్యుత్ ప్రమాదాలు జరగకుండా విద్యుత్ శాఖ అధికారులు పాఠశాలలను సందర్శించి తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి యూనిఫాంలు, పాఠ్యపుస్తకాలు సకాలంలో అందజేయాలని ఆదేశించారు. పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, హాస్టళ్లలో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వాలని, శానిటేషన్ చేయాలని పేర్కొన్నారు.

హాస్టళ్లలో వార్డెన్లు, వంట సిబ్బంది, ఆయాలు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించేలా పర్యవేక్షించాలని, వంటశాలలు, కిచెన్లు, స్టోర్‌రూమ్‌లు పరిశుభ్రంగా ఉండాలని చెప్పారు. గ్యాస్ పైపులు, వంట సామగ్రిని తరచుగా తనిఖీ చేయాలని సూచించారు.

పాఠశాలల పరిసరాల్లో కిరాణం షాపుల్లో మత్తు పదార్థాల విక్రయాలు, పాన్ షాపులు గుట్కాలు అనుచిత కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు



సమాచారం అందించాలని తెలిపారు.పదో తరగతి పూర్తిచేసిన విద్యార్థుల్లో ఎవరైనా మధ్యలో చదువు మానేస్తే వారి వివరాలను గుర్తించి ప్రత్యేక జాబితాలు రూపొందించాలని, తల్లిదండ్రులకు ఉన్నత విద్య ప్రాముఖ్యతపై అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రభుత్వం అమలు చేస్తున్న ఫౌండేషన్ లిటరసీ అండ్ న్యూమరసీ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు తెలుగు, హిందీ, ఇంగ్లీష్ భాషల్లో చదవడం, రాయడం నైపుణ్యాలు పెంపొందించాలని సూచించారు.

మధ్యాహ్న భోజన పథకం అన్ని పాఠశాలల్లో సక్రమంగా అమలవుతున్నదో లేదో పర్యవేక్షించాలని, పీఎంశ్రీ పాఠశాలల్లో మిగిలిన మౌలిక సదుపాయాల పనులను వెంటనే పూర్తి చేయాలని ఆదేశించారు.

మిషన్ భగీరథ ద్వారా అన్ని పాఠశాలలు, హాస్టళ్లకు తాగునీరు అందేలా చూడాలని, గ్రామపంచాయతీలు నీటి నాణ్యత పరీక్షలు క్రమం తప్పకుండా నిర్వహించాలని చెప్పారు. హాస్టళ్లలో, పాఠశాలల్లో టాయిలెట్ల నిర్మాణం పూర్తి చేయడంతో పాటు మరమ్మతులు అవసరమైన చోట వెంటనే చేపట్టాలని, ప్రహరీ గోడల నిర్మాణ పనులు కూడా త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు.

విద్యార్థుల భద్రత, ఆరోగ్యం, విద్యా ప్రమాణాల పరిరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని, ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. అధికారులు తరచూ పాఠశాలలు, హాస్టళ్లను సందర్శించి పరిస్థితులను సమీక్షించాలని, అవసరమైతే హాస్టళ్లలో రాత్రి బస చేసి సౌకర్యాలను ప్రత్యక్షంగా పరిశీలించాలని ఆదేశించారు.

ఈ జూమ్ సమావేశంలో ట్రైనీ ఐఏఎస్ శ్రీకాంత్ రెడ్డి, విద్యుత్ ,విద్య, పంచాయతీరాజ్, సోషల్ వెల్ఫేర్ అధికారులు పాల్గొన్నారు.

# బిడ్డల భవితకు రెండు చుక్కలు

**మొదటి పేజీ తరువాయి...**

వేయించుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సూచించారు. ఇందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా సంక్షేమ శాఖ, విద్యా శాఖలు సమన్వయంతో పనిచేసి వనపర్తి జిల్లాలో 0-5 సంవత్సరాల ప్రతి ఒక చిన్న పిల్లలకు పోలియో చుక్కలు వేయించాలని అధికారులను ఆదేశించారు. జూన్ 28న ఆదివారం ఉన్నప్పటికీ ఏ ఒక్క పిల్లాడు తప్పకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒకవేళ ఇప్పటికే పిల్లలకు పోలియో చుక్కలు వేయించి ఉన్నప్పటికీ ఆదివారం వేసే పోలియో చుక్కలు తప్పకుండా వేయించాలని కలెక్టర్ వివరించారు. సోమవారం ప్రజావాణి హాల్లో జిల్లాస్థాయి టాస్క్ ఫోర్స్ సమావేశం నిర్వహించి సంబంధిత అధికారులకు పోలియో చుక్కల కార్యక్రమం విజయవంతంపై కలెక్టర్ దిశా నిర్దేశం చేశారు. మండల విద్యా అధికారులు, అంగన్వాడీ సూపర్వైజర్లతో ఒక సమావేశం ఏర్పాటు చేసి వనపర్తి జిల్లాలో ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేసి వందశాతం విజయవంతం చేసేవిధంగా విధి విధానాలు రూపొందించి అమలు చేయాలని ఆదేశించారు. ప్రతి తల్లితండ్రులు తమ పిల్లలకు తప్పకుండా పోలియో చుక్కలు వేయించి పిల్లలకు బంగారు భవిష్యత్తు ఇవ్వాలని సూచించారు.

**జూలై 13న నులిపురుగుల నివారణ దినోత్సవం**

పల్స్ పోలియోతోపాటు జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ వైద్యశాఖ అధికారులను



ఆదేశించారు. చిన్నపిల్లలు వచ్చే అనీమియా, జీర్ణ వ్యవస్థ సమస్యలు, పిల్లలు శారీరకంగా ఎదగకపోవడం వంటి సమస్యల నుండి విముక్తి కల్పించడానికి నులిపురుగుల నివారణ దినోత్సవం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో 1-19 సంవత్సరాల బాల బాలికలకు ఆల్బెండజోల్ మాత్రను తినిపించడం జరుగుతుందన్నారు. ఒక సంవత్సరం వయస్సు నుండి కళాశాలలో చదివే పిల్లల వరకు వయస్సు, మోతాదు ను బట్టి మాత్రలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ప్రతి ఒక్కరికి ఆల్బెండజోల్ మాత్రలు తినిపించి వనపర్తి జిల్లాను అనీమియా రహిత జిల్లాగా మార్చాలని, అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. సాయినాథ్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పిల్లలకు అవసరమైనన్ని పోలియో వయోలిన్ లు , ఆల్బెండజోల్ మాత్రలు ఉన్నాయని, జూన్ 28న ప్రతి శిశువుకు పోలియో చుక్కలు వేసే విధంగా పకడ్బందీగా ప్రణాళికలు చేసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా జూలై 13న జాతీయ నులిపురుగుల నివారణ రోజున 1-19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు తినిపించే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ ఎన్ ఖీమ్యా నాయక్, డి. ఆర్ ఓ సూర్యప్రకాష్ , జడ్పీ సిఈఓ యాదయ్య, ఆర్డీఓ సుబ్రమణ్యం, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# "సంపద కంటే విద్య గొప్పది"

**మాజీ ఎమ్మెల్యే, టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు బక్కని నర్సింహులు**

**లింగారెడ్డిగూడెం పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే బక్కని నర్సింహులు**


**బ్లాక్‌బోర్డుపై పాఠాలు బోధించి విద్యార్థులకు స్ఫూర్తినిచ్చిన బక్కని నర్సింహులు**

**చక్కని మాస్టారు బక్కని**



షాద్ నగర్, అక్షిత ప్రతినిధి: ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే టిడిపి పోలీస్ బ్యూరో సభ్యుడు బక్కని నర్సింలు మాస్టర్ల బోధించారు.

షాద్‌నగర్ నియోజకవర్గంలోని లింగారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాలను పాఠశాలల పునఃప్రారంభం సందర్భంగా బక్కని నర్సింహులు సందర్శించారు. గ్రామ సర్పంచ్ ఎంసి ప్రవీణ్ కుమార్, మాజీ ఎంపీపీ చల్ల వెంకటేశ్వర రెడ్డి,



గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులతో కలిసి పాఠశాల పరిస్థితులను పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు కే. శంకర్, ఉపాధ్యాయులు తిరుమలయ్య తదితరులతో మాట్లాడిన బక్కని నర్సింహులు పాఠశాలలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. భవన మరమ్మతులు, ఫ్లోరింగ్ దెబ్బతినడం, బెంచీల మరమ్మతులు, డెస్క్ బెంచీలు, టేబుళ్లు, కుర్చీలు, అల్మారాలు, ఫ్యాన్లు, ఆట వస్తువుల అవసరాన్ని గుర్తించారు. పాఠశాలలో సుమారు 50 మంది విద్యార్థులు మాత్రమే ఉండగా, కేవలం ముగ్గురు ఉపాధ్యాయులే ఏడు తరగతుల వరకు బోధిస్తున్నారని తెలుసుకుని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయుల కొరత విద్యా ప్రమాణాలపై ప్రభావం చూపుతుందని పేర్కొన్నారు.

అనంతరం విద్యార్థులతో మమేకమైన బక్కని నర్సింహులు బ్లాక్‌బోర్డుపై పలు అంశాలను రాసి మాస్టర్ల వారికి స్వయంగా బోధించారు. విద్యార్థుల సాధారణ జ్ఞానం, పాఠ్యాంశాలపై ప్రశ్నలు అడిగి వారి ప్రతిభను పరీక్షించారు. విద్యార్థులు చురుకుగా సమాధానాలు చెప్పడంతో ఉపాధ్యాయుల పనితీరును అభినందించారు. ముఖ్యంగా విద్యార్థి అద్నాన్ ప్రశ్నలకు వెంటనే సమాధానాలు ఇవ్వడంతో ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా బక్కని నర్సింహులు మాట్లాడుతూ, "సంపద కంటే విద్య ఎంతో గొప్పది. భారతదేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే నిర్మితమవుతుంది. పేద విద్యార్థులకు నాణ్యమైన విద్య అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది" అని అన్నారు. పాఠశాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు కూడా బాధ్యత తీసుకోవాలని సూచించారు. విద్యా వ్యవస్థ బలోపేతానికి అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీపీ చల్లా వెంకటేశ్వర్ రెడ్డి, చల్లా శ్రీకాంత్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు కే. శంకర్, ఉపాధ్యాయులు తిరుమలయ్య, కందూరి అంజయ్య, వెంకటేష్ గౌడ్, బి. నర్సింలు, జి. జంగయ్య, మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు..

## సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో డిప్యూటీ సీఎం జన్మదిన వేడుకలు



సత్తుపల్లి, అక్షిత న్యూస్: సత్తుపల్లి పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా .. సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుక కార్యక్రమం, కేక్ కటింగ్ కాంగ్రెస్ శ్రేణులుతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిరెడ్డి సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు,సత్తుపల్లి పట్టణ, మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా నేతలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర కాలనీ రోడ్ల దుస్థితిపై ప్రజావాణిలో ఫిర్యాదు..



కొండాపూర్ అక్షిత ప్రతినిధి: అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ, ఐటీ సంస్థలు మరియు భారీ నివాస సముదాయాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్న కొండాపూర్ డివిజన్‌లోని కొన్ని కాలనీలు ఇంకా కనీస మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూడాల్సి రావడం విచారకరమని కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మట్టిమయమైన రోడ్లు కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని, మట్టిమయంగా మారడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజావాణిలో కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సోమ వారం రోజు నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కమిషనర్ కి అధికారికంగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంజరిగింది. ఈ సమస్యపై జీహెచ్ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. రాఘవేంద్ర కాలనీలో అతి త్వరలోనే పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు వేయిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్న కొండాపూర్‌లో ఇలాంటి మౌలిక వసతుల కొరత ఉండటం సరికాదు. కమిషనర్ హామీ మేరకు అతి త్వరలోనే రాఘవేంద్ర కాలనీ రోడ్ల సమస్య తీరుతుందని ఆశిస్తున్నాం అని మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్‌తో పాటు మిద్దెల మల్లారెడ్డి మరియు స్థానిక కాలనీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలో చేరిన పోలేపల్లి యువకులు

జడ్చర్ల, అక్షిత న్యూస్: జడ్చర్ల నియోజకవర్గ అభివృద్ధి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పోలేపల్లి గ్రామానికి చెందిన చత్రపతి శివాజీ మహారాజ్ యువజన సంఘం అధ్యక్షులు ఉరడి జంగయ్యతో పాటు సంఘ సభ్యులు నేడు జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన యువకులకు సముచిత గౌరవం, గుర్తింపు ఉంటుందని, గ్రామాభివృద్ధి మరియు ప్రజాసేవలో చురుకుగా పాల్గొని పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కందూరి శ్రీశైలం, యువజన సంఘం ప్రధాన కార్యదర్శి బోయపల్లి లింగం, 7వ వార్డు సభ్యులు అనూష శివకుమార్, గణేష్, పండుగ రమేష్, చంద్రకాంత్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## పాఠశాల పునర్ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు శుభాకాంక్షలు

**జంబుల హన్మంత్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ అంబటిపల్లి**

అచ్చంపేట అక్షిత ప్రతినిధి: పాఠశాలలు పునర్ ప్రారంభం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులకు జంబుల హన్మంత్ రెడ్డి పిఎసిఎస్ చైర్మన్ అంబటిపల్లి వారు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 6– 18 సంవత్సరాలలోపు పిల్లలందరూ కూడా పాఠశాలలో ఉండాలని. బడి బయట ఎవరు ఉండరాదని సూచించారు. అంబటిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ప్రతి ఏటా 100% ఉత్తీర్ణత సాధిస్తున్నారని కోరారు. పాఠశాల.. భవిష్యత్తును తీర్చిదిద్దే ఆలయం.. విద్య జీవితాన్ని వెలిగించే దీపం.. విజ్ఞానం విజయానికి మార్గం.. తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు..ప్రతి పిల్లవాడికి నాణ్యమైన విద్య, ప్రతి కుటుంబానికి వెలుగైన భవిష్యత్తు. పాఠశాలలో ఉంటుందని వారు ఆశా భావం వ్యక్తం చేశారు



## ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### పంచాయతీ కార్యదర్శి ఏ రవి గౌడ్




**ఇటిక్యాల అక్షిత న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామానికి ఇప్పటివరకు 22 ఇందిరమ్మ గృహాలు మంజూరైనట్లు పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ తెలియజేశారు. మంజూరైన ఇందిరమ్మ గృహాలలో ఇద్దరు నిర్మాణం చేపట్టనందువలన వారి గృహాలను డిలీషన్ కొరకు కలెక్టర్ కి పంపినట్లు ఆయన తెలిపారు. 20మంది లబ్ధిదారుల గృహాలు బేస్ మెంట్ లెవల్ వరకు నిర్మాణం చేసుకున్నట్లు ఆరు మంది లబ్ధిదారులు నిర్మాణం చేపట్టలేదని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో పురుషుల పేరు మీద గాని మహిళల పేరు మీద కాని దరఖాస్తు చేసుకోవచ్చని ఆయన తెలిపారు. ప్రజాపాలన దరఖాస్తులో ఇందిరమ్మ ఇల్లు కొరకు లబ్ధిదారుగా దరఖాస్తు చేశారో వారి పేరు మీద శాంక్షన్ చేయబడునని ఆయన తెలియజేశారు.

## జాతీయ సంయుక్త అధ్యక్షుడిగా డా. చిడిపి ప్రవీణ్ ఆనంద్ కుమార్ నియామకం




**మందమర్రి, అక్షిత ప్రతినిధి:** క్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ ప్రగతి కాలనీకి చెందిన డా. చిడిపి ప్రవీణ్ ఆనంద్ కుమార్ అంతర్జాతీయ నింబుల్ హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ లో జాతీయ సంయుక్త అధ్యక్షుడు ఇండియాగా నియమితులయ్యారు. ఐఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ హై కమిషనర్, డీజీసీఈఓ చైర్మన్ డా. విజయ్ మోహన్ రావు 13 జూన్ 2026న జారీ చేసిన ఉత్తర్వుల మేరకు ఈ నియామకం జరిగినట్లు సంస్థ వర్గాలు వెల్లడించాయి. డా. ప్రవీణ్ ఆనంద్ కుమార్ త్వరలోనే తన బాధ్యతలను స్వీకరించనున్నారు. సత్యమేవ జయతే చట్టం ముందు అందరూ సమానమే అనే సంస్థ సిద్ధాంతాన్ని ముందుకు తీసుకెళ్తూ, మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల ఉల్లంఘనలపై ప్రజల్లో అవగాహన కల్పించడం, బాధితులకు తక్షణ న్యాయం అందేలా కృషి చేయడం తన ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు.మానవ హక్కుల రంగంలో ఇప్పటికే ఆయన అందించిన సేవలను గుర్తించి సంస్థ ఉన్నతాధికారులు అభినందించారు. ఐఎన్‌హెచ్‌ఆర్‌ఎఫ్ మీడియా భాగస్వామ్యంతో ఈ నియామకం జరిగినట్లు సంస్థ ప్రతినిధులు పేర్కొన్నారు.

## దినేష్ పాటిల్ చేతుల మీదుగా ప్రతిభా పురస్కారం అందుకున్న రాజేశ్వరి



**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో పదవ తరగతిలో 500 మార్కులకు పైగా సాధించిన లింగాయత్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలను అందజేశారు. రాష్ట్ర అధ్యక్షుడు దినేశ్‌పాటిల్ చేతుల మీదుగా జిల్లాలో ఇద్దరు మాత్రమే ఎంపిక కాగా, అందులో కల్వకుర్తికి చెందిన రాజేశ్వరీకి వారి తల్లిదండ్రులతో కలిసి పురస్కారాన్ని అందుకుంది. భవిష్యత్తులోనూ చదువులో ఇలానే రాణించి మరిన్ని పురస్కారాలను అందుకోవాలని సంఘం సభ్యులు, వారి తల్లిదండ్రులు ఆకాంక్షించారు.

# ధాన్యం కొనుగోళ్లలో జాప్యంతో రైతులు తీవ్ర ఇబ్బందులు

### దుబ్బాక, పల్లివాడ కేంద్రాల వద్ద మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆందోళన





**అక్షిత ప్రతినిధి రామన్నపేట:** రామన్నపేట మండలంలోని దుబ్బాక, పల్లివాడ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా రైతులు, ముఖ్యంగా మహిళా రైతులు, మార్కెట్ కల్లాల్లో ధాన్యం పోసి మూడు నెలలు దాటినా కొనుగోళ్లు జరగక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో ఇలాంటి పరిస్థితులు ఎన్నడూ ఎదుర్కోలేదని, ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి కారణంగా రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు.

రైతులతో మాట్లాడిన చిరుమర్తి లింగయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. మార్కెట్ యార్డుల్లో ధాన్యం కుప్పలుగా పేరుకుపోయినా ప్రభుత్వం స్పందించడం లేదని, కొనుగోళ్లలో జాప్యం వల్ల రైతులు వడ్డీ భారం, కూలీల ఖర్చులు, రవాణా వ్యయాలతో తీవ్ర ఆర్థిక నష్టాలను ఎదుర్కొంటున్నారని అన్నారు.

వర్షాల కారణంగా ధాన్యం తడిసి నాణ్యత కోల్పోతే అందుకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు.

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కొనుగోలు కేంద్రాలు సకాలంలో ప్రారంభమై రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యం కొనుగోళ్లు జరిగేవని గుర్తు చేశారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని వారికి అండగా నిలిచిన నాయకుడు కేసీఆర్ అని రైతులే చెబుతున్నారని పేర్కొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతుల ఖాతాల్లో సకాలంలో నగదు జమ చేయాలని, ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుని రైతులకు న్యాయం చేయాలని చిరుమర్తి లింగయ్య డిమాండ్ చేశారు.

## మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలి.....

### రామ్ ప్రభు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:** ఖమ్మం జిల్లాలోని ఏడో తరగతి చదువుతున్న రజక సామాజిక వర్గానికి చెందిన మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడిన నిందితున్ని కఠినంగా శిక్షించాలని చెప్పి రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని తిరుమలగిరి మండల తాహసిల్దార్ హరి ప్రసాద్ గారికి బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు తన్నీరు రాంప్రభు మాట్లాడుతూ అభం శుభం తెలియని మైనర్ బాలికపై అత్యాచారానికి పాల్పడమే కాకుండా,మూడంతస్తుల బిల్డింగ్ నుండి నెట్టి వేయడంతో నిస్సహాయ స్థితిలో పడిపోయింది దానితో అక్కడ ఉన్నటువంటి జనం ఆ మైనర్ బాలికను ఆసుపత్రిలో అడ్మిట్ చేయడం జరిగిందని, మైనర్ బాలిక పై అత్యాచారానికి పాల్పడిన మహమ్మద్ గౌస్ పాషాను కఠినంగా శిక్షించాలని, ఫాస్ట్ ట్రాక్ కోర్టు ద్వారా విచారణ చేసి వారిపై ఫోక్సో కేసు నమోదు చేసి ఉరితీయాలని డిమాండ్ చేశారు. నడవలేని స్థితిలో ఉన్నటువంటి మైనర్ బాలికకు నాణ్యమైన వైద్యం అందించాలని, మైనర్ బాలిక తో పాటు తల్లిదండ్రులకు భద్రత కల్పించాలని తన్నీరు రాంప్రభు డిమాండ్ చేశారు. అత్యాచారానికి గురైన బాలికకు రాష్ట్ర ప్రభుత్వము 50 లక్షలు నష్టపరిహారంతో పాటు స్పెషల్ పెన్షన్ కింద నెలనెలా 50 వేల రూపాయలు ఇవ్వాలని వారి ఇంటిలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, వారికి సొంత ఇల్లు కూడా లేదని ఆ కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ఈ ఘటనపై ప్రతి ఒక్కరు స్పందించాలని రాజకీయ పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ బాలికకు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు వంగరి బ్రహ్మం, పులిమామిడి సోమయ్య, బూర్గుల ప్రభాకర్, సుంకర కిరణ్, సోమరాజు,గూడూరు వెంకన్న, అంబాటి మహేష్ గౌడ్, కాసాని శ్యామ్ యాదవ్, ముద్దంగుల యాదగిరి, పులిమామిడి బిక్షం, జంపాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## అట్టహాసంగా పునః ప్రారంభమైన త్రివేణి పాఠశాలలు




**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరం త్రివేణి పాఠశాల వేసవి సెలవులు ముగియటంతో ఈరోజు చాలా అట్టహాసంగా ప్రారంభమైంది. దీనికి సంబంధించి పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి విద్యార్థులందరికీ శుభాశీస్సులు అందిస్తూ మంచిగా విద్యాబుద్ధులు నేర్చుకోవాలని సూచించారు. పాఠశాలల పునః ప్రారంభానికి అమావాస్య అడ్డంకిగా మారింది. కొంతమంది తల్లిదండ్రులు తమ పిల్లలని మొదటిరోజు పంపలేమని ముందస్తుగానే పాఠశాలకి సమాచారం అందించడం జరిగింది.మొదటిరోజు ఈ కార్యక్రమంలో విద్యార్థులని పాఠశాల ప్రిన్సిపల్ మరియు ఉపాధ్యాయులు వినూత్నంగా పుష్పగుచ్ఛాలు అందిస్తూ ఆహ్వానం పలికారు. ప్రీ ప్రైమరీ మరియూ ప్రైమరీ విద్యార్థులు అంతా పాఠశాల వారు ఏర్పాటుచేసిన సెల్ఫిపాయింట్ లో ఫోటోలు దిగారు.అదే విధంగా మన సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా పిల్లలందరినీ ఉపాధ్యాయులు అక్షింతలతో ఆశీర్వదిస్తూ ఉన్నతంగా ఎదగాలని ఆశీర్వదించారు.పిల్లలందరికి టీచర్లు తయారు చేసిన ఆర్ట్ అండ్ క్రాఫ్ట్ బొమ్మల్ని గిఫ్ట్స్ గా అందించడం జరిగింది. అలాగే విద్యార్థిని విద్యార్థులకు ఆటపాటలతోటి వినూత్న కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్ని రంజింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ఒత్తిడి లేని విద్యనందించాలని ఎడ్యుకేషన్ విత్ ఎంటర్టైన్మెంట్ సంవత్సరంగా ఈ అకాడమిక్ ఇయర్ ను ప్రారంభించామని విద్యార్థులందరితోటి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు స్నేహభావంతోనే మెలుగుతూ వారి వారి విషయాలలో అనుమానాలను నివృత్తి చేస్తూ, విద్య పట్ల వారిని ప్రేరేపిస్తూ చక్కని విద్య అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ వైస్ ప్రిన్సిపాల్ ముస్తఫా స్వప్న క్యాంపస్ ఇంచార్జ్ విక్టర్ చార్లెస్ ట్రాన్స్పోర్ట్ ఇంచార్జ్ సందీప్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY జాతీయ దినపత్రిక



## సత్తుపల్లిలో బడి బాట కార్యక్రమం

# ప్రారంభించిన ఎమ్మెల్యే మట్టా



**సత్తుపల్లి, అక్షిత న్యూస్:** సత్తుపల్లి పట్టణంలోని స్థానిక ఎన్టీఆర్ నగర్ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ లో బడి బాట కార్యక్రమాన్ని ప్రారంభించి, విద్యార్థినీ, విద్యార్థులకు పుస్తకాలు పంపిణి చేసారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన నాటి నుండి విద్య, వైద్యం, వ్యవసాయానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నారని,మేము సత్తుపల్లి నియోజకవర్గంలో గెలిచిన నాటి నుండి పాఠశాలలు, కాలేజీలు, హాస్టల్స్ లు పరిశీలిస్తూ ఉపాధ్యాయులు, విద్యార్థులకు సమయం కేటాయిస్తూ ప్రభుత్వ సహాయం కాకుండా మా ఆషా ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. పాఠశాల లు తెరిచిన రోజు నుండే విద్యార్థులకు బుక్స్, పుస్తకాలు, యూనిఫామ్ లు అందిస్తున్న ఘనత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి దే అని,చదువు అన్నా చదువు కునేవారు అన్నా మాకు ఎంతో ఇష్టం.... ఈరోజు మనం చదువుకున్న చదువు రేపటి మన కుటుంబాన్ని, సమాజాన్ని కాపాడుతుంది... చదువే రేపటి మన ఆస్తి, గౌరవం, జీవితం అన్నారు.విద్యార్థిని, విద్యార్థుల భవిష్యత్ కోసం నిరంతరం అన్ని విధాలా కష్ట పడుతున్న ప్రిన్సిపాల్స్ కు,ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు ప్రత్యేక ధన్యవాదములు తెలియజేసారు ఎమ్మెల్యే దంపతులు.అల్పాహారం, పాలు కూడా అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ధన్యవాదములు తెలియజేసారు.చిన్నారులను అందరిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి అని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యంఇఓ రాజేశ్వర్ రావు, ప్రిన్సిపల్ రామ్మోహన్, మున్సిపల్ చైర్మన్ రిహాన బేగం కమల్ పాషా, వైస్ చైర్మన్ బొంతు సుమలత వేణు, సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్, యుపిఎస్ స్కూల్ ప్రిన్సిపల్ శైలజ, ప్రైమరీ స్కూల్ ప్రిన్సిపల్, ఎన్టీఆర్ నగర్ స్కూల్ ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగాదెచెన్నారావు,కౌన్సిలర్లు శరత్ చంద్ర, జగన్నాధం శ్రీను, నసీమా షరీఫ్, విద్యార్థినీ విద్యార్థులు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ఎన్టీఆర్ నగర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, విద్యార్థినీ విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## కొల్లాపూర్‌లో హార్టికల్చర్ యూనివర్సిటీ, పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటుకు స్థలాల పరిశీలన

**నాగర్ కర్నూల్ అక్షిత ప్రతినిధి:** కొల్లాపూర్ పట్టణానికి ఇటీవల మంజూరైన హార్టికల్చర్ యూనివర్సిటీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ భూముల స్థలాలను జిల్లా కలెక్టర్ రెవెన్యూ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థలాల భౌగోళిక పరిస్థితులు, రవాణా సౌకర్యాలు, అందుబాటులో ఉన్న భూమి విస్తీర్ణం, విద్యాసంస్థల నిర్మాణానికి అనుకూలత, భవిష్యత్ విస్తరణ అవకాశాలు వంటి అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు.

విద్యార్థులు, అధ్యాపకులు మరియు ఇతర సిబ్బందికి అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు తగిన స్థలాలను ఎంపిక చేయాల్సిన అవసరాన్ని, అలాగే భవిష్యత్‌లో విద్యాసంస్థల విస్తరణకు అవకాశం ఉండేలా ప్రణాళికాబద్ధంగా భూములను కేటాయించాలని, అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో కలెక్టర్ వివిధ





అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ,...... హార్టికల్చర్ యూనివర్సిటీ మరియు పాలిటెక్నిక్ కళాశాలల ఏర్పాటు వల్ల కొల్లాపూర్ ప్రాంతంలో విద్యా, సామాజిక, ఆర్థిక అభివృద్ధికి మరింత ఊతం లభిస్తుందని, స్థానిక విద్యార్థులు ఉన్నత విద్య కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం తగ్గడంతో పాటు, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని తెలిపారు. ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ రంగమైన హార్టికల్చర్‌లో నూతన సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనలు రైతులకు చేరువ కావడానికి ఈ విశ్వవిద్యాలయం దోహదపడుతుందని అన్నారు.

భూసేకరణ, స్థలాల బదిలీ, అనుమతుల మంజూరు వంటి ప్రక్రియలను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం నిర్దేశించిన గడువులోపు అన్ని ప్రక్రియలను పూర్తి చేసి నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యా సంస్థల ఏర్పాటుతో కొల్లాపూర్ పట్టణం విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందడంతో పాటు ప్రాంతీయ పురోగతికి కొత్త అవకాశాలు ఏర్పడనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

జిల్లా కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డిఓ బన్సీలాల్, కొల్లాపూర్ మున్సిపల్ చైర్ పర్సన్ రెడ్డి జ్యోతి, మున్సిపల్ వైస్ చైర్మన్ షేక్ రహీం పాషా, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, మున్సిపల్, రెవెన్యూ శాఖల అధికారులు, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు ఉన్నారు .

## వార్డు సభ్యులు పంచాయతీరాజ్ చట్టంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి: ఎంపీడీవో కూచన ప్రకాశ్



**రాయపర్తి అక్షిత ప్రతినిధి:** మండల కేంద్రంలో సోమవారం ప్రారంభమైన రాయపర్తి మండల వార్డు సభ్యుల తొలి విడత ఐదు రోజుల శిక్షణా కార్యక్రమాన్ని మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) కూచన ప్రకాశ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వార్డు సభ్యులు ప్రతి ఒక్కరూ తెలంగాణ పంచాయతీరాజ్ చట్టం--2018పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. గ్రామాభివృద్ధిలో వార్డు సభ్యుల పాత్ర కీలకమని, చట్టాలు, విధులు, అధికారాలపై స్పష్టమైన అవగాహన ఉంటేనే గ్రామాల్లో పారదర్శక పాలన సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. శిక్షణా కార్యక్రమంలో ముఖ్య శిక్షకులు బత్తుల నర్సయ్య మాట్లాడుతూ, వార్డు సభ్యులు తమ పరిధిలోని ప్రజా సమస్యలపై అవగాహన పెంపొందించుకోవాలని అన్నారు. గ్రామసభల ద్వారా సమస్యల పరిష్కారం, నిధుల సమర్థ వినియోగంపై ఐదు రోజుల పాటు శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీఓటీలు పద్మనాభ స్వామి, విజేందర్ వివిధ అంశాలపై ఇచ్చే శిక్షలను సద్వినియోగం చేసుకుని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని అధికారులు కోరారు.

## పదవీ విరమణ పొందిన హోంగార్డ్‌ను సత్కరించిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్



**నిర్మల్, అక్షిత ప్రతినిధి :** హోంగార్డ్ ఆర్గనైజేషన్లో ఎన్నో ఏళ్లుగా పనిచేస్తూ ఎనలేని సేవలందించి నేడు పదవీ విరమణ పొందిన ఇందాల్ సింగ్ హోంగార్డును ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో, జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల,ఐపీఎస్ ఘనంగా సత్కరించారు.

37 సంవత్సరాలు హోంగార్డ్ ఆర్గనైజేషన్ లో సేవలను అందించి ఈరోజు పదవీ విరమణ పొందిన హోంగార్డ్ ను జిల్లా ఎస్పీ శాలువాలతో, పూలమాలతో ఘనంగా సత్కరించారు. వీరి అనుభవాలను జిల్లా ఎస్పీతో పంచుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ పదవీ విరమణ పొందిన అనంతరం అశేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలసి ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. పదవీ విరమణ పొందిన తర్వాత ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.దైనందిన కార్యక్రమాలలో భాగంగా వ్యాయామం,యోగా,ధ్యానం వంటి వాటిని అనుసరిస్తూ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు, అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) ఉపేందర్ రెడ్డి, ఏ యూనస్ అలీ, ఆర్.ఐ రామ్ నిరంజన్ రావ్ పాల్గొన్నారు.

## తిరుమలయ్య స్వామి సన్నిధిలో పూజలు అభిషేకాలు నిర్వహించిన కురువ ముక్కన్న కుటుంబ సభ్యులు



ఇటిక్యాల అక్షిత న్యూస్: ఇటిక్యాల మండలం చాగాపురం గ్రామంలోని వాగాపురం శాంతినగర్ రోడ్డు ప్రక్కన ఉన్న తిరుమలయ్య స్వామి వారి సన్నిధిలో బుద్దారెడ్డి పల్లె గ్రామానికి చెందిన కురువ ముక్కన్న కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో సోమావతి అమావాస్య సందర్భంగా పూజారి రుద్రయ్య ఆలయంలోని వినాయకుని స్వామికి అభిషేకం వెంకటేశ్వర స్వామికి అభిషేకం అష్టోత్తరశతనామావళి నిర్వహించి నైవేద్యం అనంతరం మహా మంగళహారతి ఇచ్చి భక్తులకుతీర్థప్రసాదములు అందజేశారు. అన్నదాత కురువ ముక్కన్న రెండవ కుమారుడు తిమ్మప్ప రాజేశ్వరమ్మ తిరుమలేష్ (పంచాయతీ కార్యదర్శి) సంధ్య విష్ణువర్ధన్ సురేష్ రాజేశ్వరమ్మ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## రాఘవేంద్ర కాలనీ రోడ్ల దుస్థితిపై ప్రజావాణిలో ఫిర్యాదు..



కొండాపూర్ అక్షిత ప్రతినిధి: అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతూ, ఐటీ సంస్థలు మరియు భారీ నివాస సముదాయాలతో అంతర్జాతీయ గుర్తింపు పొందుతున్న కొండాపూర్ డివిజన్‌లోని కొన్ని కాలనీలు ఇంకా కనీస మౌలిక సదుపాయాల కోసం ఎదురుచూడాల్సి రావడం విచారకరమని కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా మట్టిమయమైన రోడ్లు కొండాపూర్ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో రోడ్లు పూర్తిగా దెబ్బతిని, మట్టిమయంగా మారడంతో స్థానిక ప్రజలు, వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ప్రజావాణిలో కాలనీవాసుల సమస్యలను పరిష్కరించడమే ధ్యేయంగా సోమ వారం రోజు నిర్వహించిన 'ప్రజావాణి' కార్యక్రమంలో కమిషనర్ కి అధికారికంగా లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయడంజరిగింది. ఈ సమస్యపై జీహెచ్ఎంసీ కమిషనర్ సానుకూలంగా స్పందించారు. రాఘవేంద్ర కాలనీలో అతి త్వరలోనే పూర్తి స్థాయిలో సీసీ రోడ్లు వేయిస్తామని కాలనీ ప్రజలకు హామీ ఇచ్చారు.అంతర్జాతీయ స్థాయిలో దూసుకుపోతున్న కొండాపూర్‌లో ఇలాంటి మౌలిక వసతుల కొరత ఉండటం సరికాదు. కమిషనర్ హామీ మేరకు అతి త్వరలోనే రాఘవేంద్ర కాలనీ రోడ్ల సమస్య తీరుతుందని ఆశిస్తున్నాం అని మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్ తెలిపారు.

ఈ కార్యక్రమంలో కొండాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ కార్పొరేటర్ అభ్యర్థి మహమ్మద్ అల్లావుద్దీన్ పటేల్‌తో పాటు మిద్దెల మల్లారెడ్డి , స్థానిక కాలనీ నాయకులు, ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బిఆర్ఎస్ నేత మున్సిపల్ కౌన్సిలర్ పాపిశెట్టి రామన్న



కల్వకుర్తి అక్షిత ప్రతినిధి: ఆమనగల్ మండలం లో కంబాలపల్లి పుల్లమ్మ మరణించడం జరిగింది ఇట్టి విషయం బిఆర్ఎస్ పార్టీ నాయకుల ద్వారా తెలుసుకొన్న బిఆర్ఎస్ నేత మున్సిపాలిటీ ఐదో వార్డు కౌన్సిలర్ మంచి మనసున్న నాయకుడు ఆపద అంటే నేనున్నాను అని ముందుకు వచ్చే నాయకుడు పాపిశెట్టి రామన్న ఆమె కుటుంబాన్ని పరామర్శించి 4000/- వేల రూపాయలు మృతురాలి కుటుంబ సభ్యులకు తక్షణ ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ జిల్లా అధ్యక్షులు యాదగిరి మాదిగ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## పూరిగుడిసె, రేకుల ఇళ్లలో నివసించే వారికే

# ఇందిరమ్మ ఇండ్లు

### అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు అందిస్తాం

### హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్



యాదాద్రి భువనగిరి/ అక్షిత బ్యూరో: అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరుగుతుందని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ అన్నారు.సోమవారం భువనగిరి మున్సిపాలిటీ పరిధిలో సింగన్న గూడెం గల డబుల్ బెడ్ రూమ్ లు ,తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండా పురం, భువనగిరి మండలం అనంతారం గ్రామంలో నిర్మాణం లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన హౌసింగ్ కార్పొరేషన్ ఎండీ గౌతమ్, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు తో కలిసి, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను,ఇందిరమ్మ ఇండ్ల ను పరిశీలించారు.ఈ సందర్భంగా అయన గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల అమలు పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు.సింగన్నగూడెం లోని డబల్ బెడ్ రూమ్ పెండింగ్ పనులను త్వరగా పూర్తి చేసి లబ్ధిదారులకు త్వరితగతిన అందజేయాలన్నారు.అనంతరం తుర్కపల్లి మండలం వాసాలమర్రి, కొండా పురం, భువనగిరి మండలం అనంతారం గ్రామంలో మొత్తం ఎన్ని ఇళ్లు మంజూరీ చేయడం జరిగిందని, వాటిలో ఎన్ని పూర్తయ్యాయని , ప్రస్తుతం ఎన్ని ఇళ్లు నిర్మాణ దశలో ఉన్నాయని , ఇంకా ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం కాలేదో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణాలు పూర్తి చేసుకున్న లబ్ధిదారుల ఇళ్లను సందర్శించి పరిశీలించారు.. ప్రభుత్వం అందించిన సహాయంతో సొంత ఇంటి కల నేర వేరిందా అని హౌసింగ్ కార్పొరేషన్ ఎండి గౌతమ్ లబ్ధిదారులతో ముచ్చటించారు . గ్రామాలలో పూరిగుడిసే, డేరా, మట్టి గోడల, రేకుల షెడ్ లలో నివసించే వారిని గుర్తించాలన్నారు. అట్టివారికి కూడా ఇందిరమ్మ ఇండ్లను మంజూరీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా ఆగమ్మ ఇంటిని సందర్శించిన అధికారులు ఆమెతో మాట్లాడారు. "ఇప్పుడు మీ సొంత ఇల్లు నిర్మించుకున్నారు కదా, ఎలా అనిపిస్తోంది?" అని అడగగా, ఆగమ్మ ఆనందం వ్యక్తం చేశారు. "చాలా సంతోషంగా ఉంది . ఎన్నో సంవత్సరాలుగా సొంత ఇల్లు ఉండాలనే కల ఉండేది . ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత ఆ కల నెరవేరింది. ఇప్పుడు భద్రంగా, గౌరవంగా మా సొంత ఇంట్లో నివసిస్తున్నాం. ఇందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు" అని ఆమె తెలిపారు.



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను వేగవంతంగా పూర్తి చేసి అర్హులందరికీ గృహ సౌకర్యం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ అలివేలు, ఎంపీడీవోలు, ఏఈలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

## పేదింటి ఆడబిడ్డలకు

# అండగా ప్రజా ప్రభుత్వం...

### క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### "సర్"ప్రక్రియలో అందరు భాగస్వామ్యులు కావాలి

కాజిపేట్, అక్షిత ప్రతినిధి : ప్రజా ప్రభుత్వంలో ప్రతి అర్హులైన కుటుంబానికి సంక్షేమ పథకాల ఫలాలు అందేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారిస్తోందని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి తెలిపారు. సోమవారం బాలసముద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని 106 మంది లబ్ధిదారులకు రూ.1,06,12,296 విలువగల కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని మాట్లాడుతూ, పేద కుటుంబాల ఆడబిడ్డల వివాహాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర





ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందన్నారు. మహిళా సాధికారతే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఆ దిశగా అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నట్లు పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సార్ ప్రక్రియ ఈ నెలలో ప్రారంభం కానున్న నేపథ్యంలో ప్రతి పౌరుడు తన ఓటరు వివరాలను తప్పనిసరిగా పరిశీలించి నమోదు చేసుకోవాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఓటు హక్కు ప్రతి పౌరుడి ప్రాథమిక హక్కు అని, అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరు నమోదు చేసుకోవాలని సూచించారు.

ప్రభుత్వ సంక్షేమ పథకాలను పొందడంలో భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఓటరు వివరాలను సక్రమంగా నమోదు చేసుకోవడం అవసరమని తెలిపారు. ప్రజలు ఓటరు నమోదు ప్రక్రియను నిర్లక్ష్యం చేయకుండా బాధ్యతాయుతంగా పాల్గొనాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, సంబంధిత అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# భారతీయ 5జీ శాటిలైట్ ఐఓటీ చిప్‌సెట్‌కు ప్రపంచ వేదికపై గుర్తింపు

### వియాసాట్-వైసిగ్ నెట్‌వర్క్స్ సంయుక్త పరీక్షలు ప్రారంభం




**సంగారెడ్డి అక్షిత బ్యూరో:** భారతదేశంలో రూపొందించిన 3జీపీపీ రిలీజ్--17 ఎన్‌బీ--ఐఓటీ నాన్--టెరెస్ట్రియల్ నెట్‌వర్క్ (ఎన్‌టీఎన్) చిప్‌సెట్, శాటిలైట్ కమ్యూనికేషన్ రంగంలో అంతర్జాతీయ గుర్తింపు దిశగా మరో కీలక అడుగు వేసింది. ప్రపంచ ప్రఖ్యాత శాటిలైట్ కమ్యూనికేషన్ సంస్థ వియాసాట్, ఐఐటీ హైదరాబాద్ ఆధ్వర్యంలో ఏర్పడిన డీప్‌టెక్ సంస్థ వైసిగ్ నెట్‌వర్క్స్ సంయుక్తంగా ఈ చిప్‌సెట్, మాడ్యూల్ పరీక్షలను నిర్వహిస్తున్నాయి. ప్రస్తుతం యునైటెడ్ కింగ్‌డమ్‌లోని వియాసాట్ ప్రయోగశాలల్లో ఈ చిప్‌సెట్ పరీక్షలు కొనసాగుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా శాటిలైట్ ఆధారిత ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ సేవలను విస్తరించడమే ఈ భాగస్వామ్య ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఈ చిప్‌సెట్ సముద్రంలో చేపల వేటకు వెళ్లే మత్స్యకారుల భద్రత, నౌకల పర్యవేక్షణ, విపత్తు నిర్వహణ, దూర ప్రాంతాల్లో ప్రభుత్వ సేవలు, వ్యవసాయం, విద్యుత్, గనులు, ఇంధన రంగాల్లో ఆస్తుల పర్యవేక్షణ వంటి అనేక కీలక సేవలకు ఉపయోగపడనుంది. 3జీపీపీ రిలీజ్--17 ప్రమాణాలకు అనుగుణంగా రూపొందించిన ఈ సాంకేతికత ఎల్--బ్యాండ్, ఎస్--బ్యాండ్‌లలో పనిచేసే సామర్థ్యాన్ని కలిగి ఉంది. తక్కువ విద్యుత్ వినియోగంతో సంవత్సరాల పాటు పనిచేసే విధంగా దీన్ని అభివృద్ధి చేశారు. భవిష్యత్తులో 5జీ అడ్వాన్స్‌డ్, 6జీ శాటిలైట్ కమ్యూనికేషన్ వ్యవస్థలకు కూడా అనుకూలంగా ఉండేలా రూపకల్పన చేశారు. ఈ చిప్‌సెట్‌కు సంబంధించిన బేస్‌బ్యాండ్, ఆర్‌ఎఫ్ సిస్టమ్--ఆన్--చిప్, మాడ్యూల్, రిఫరెన్స్ పరికరాలన్నింటినీ వైసిగ్ నెట్‌వర్క్స్ అభివృద్ధి చేసింది. ఐఐటీ హైదరాబాద్ పరిశోధనల ఆధారంగా రూపుదిద్దుకున్న ఈ ప్రాజెక్టుకు కేంద్ర టెలికమ్యూనికేషన్ శాఖ, ఎలక్ట్రానిక్స్, సమాచార సాంకేతిక శాఖ, ఇండియా సెమీకండక్టర్ మిషన్ డిజైన్ లింక్డ్ ఇన్సెంటివ్ పథకాల నుంచి ఆర్థిక సహాయం లభించింది. భారతదేశంలో ముఖ్యంగా తీరప్రాంత మత్స్యకారుల భద్రత, విపత్తు సమయంలో సమాచార వ్యవస్థలు, మారుమూల ప్రాంతాల్లో ప్రభుత్వ శాఖల కమ్యూనికేషన్ అవసరాలను తీర్చడంపై ఈ భాగస్వామ్యం ప్రత్యేక దృష్టి సారించింది. పరీక్షలు విజయవంతమైతే ప్రపంచవ్యాప్తంగా ఈ చిప్‌సెట్ అందుబాటులోకి తీసుకురావాలని సంస్థలు భావిస్తున్నాయి. ఈ సందర్భంగా వియాసాట్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ గౌతమ్ శర్మ మాట్లాడుతూ, శాటిలైట్ ఆధారిత ఎన్‌టీఎన్ సాంకేతికత ద్వారా ప్రపంచవ్యాప్తంగా కోట్లాది పరికరాలను అనుసంధానం చేసే అవకాశాలు విస్తృతంగా ఉన్నాయని తెలిపారు. భారతీయ సాంకేతిక ప్రతిభతో కలిసి పనిచేయడం ద్వారా ప్రపంచ స్థాయి పరిష్కారాలను అందించగలమని పేర్కొన్నారు. వైసిగ్ నెట్‌వర్క్స్ వ్యవస్థాపకులు, ఐఐటీ హైదరాబాద్ అధ్యాపకులు ప్రొఫెసర్ కిరణ్ కూచి మాట్లాడుతూ, భారతదేశంలో అభివృద్ధి చేసిన కమ్యూనికేషన్ చిప్‌సెట్ ప్రపంచ అగ్రశ్రేణి శాటిలైట్ సంస్థతో పరీక్షల దశకు చేరుకోవడం దేశ డీప్‌టెక్ రంగానికి గర్వకారణమని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూపొందిన ఈ సాంకేతికత భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా వినియోగదారులకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రకటన ఫ్రాన్స్‌లోని నీస్ నగరంలో జరుగుతున్న భారత్ ఇన్నోవేట్స్--2026 కార్యక్రమం సందర్భంగా వెలువడింది. భారత--ఫ్రాన్స్ ఆవిష్కరణల సంవత్సరంలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భారత డీప్‌టెక్ సామర్థ్యాలను ప్రపంచానికి పరిచయం చేస్తున్నారు.

# వైద్య రత్న, డా, ఎం.వి. కోటిరెడ్డికి పదవీ విరమణ సన్మానం



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో సుదీర్ఘకాలం పాటు విశేష వైద్య సేవలను అందించి, ప్రజల గుండెల్లో అపారమైన అభిమానాన్ని సంపాదించుకున్న డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి  పదవీ విరమణ సన్మాన కార్యక్రమం సోమవారం రాఘవనిలయం భద్రాచలంలో అత్యంత ఘనంగా జరిగింది.

భద్రాచలం రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సన్మాన మహోత్సవంలో పలువురు వైద్యులు, ప్రజాప్రతినిధులు, సామాజిక కార్యకర్తలు, మిత్రులు, ఆయన కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ కోటిరెడ్డి  సేవలను కొనియాడారు. వైద్య రంగంలో ఆయన అందించిన విశిష్ట సేవలు, ఆయనకున్న నిరాడంబర వ్యక్తిత్వం రోగుల పట్ల ఆయన చూపిన అంకితభావాన్ని వక్తలు ప్రత్యేకంగా ప్రశంసించారు.

ఈ సందర్భంగా పలువురు రెడ్డి సోదరులు మాట్లాడుతూ... "ఏజెన్సీ ప్రాంతమైన, గిరిజనులు, పేదలు, బడుగు బలహీన వర్గాలు నివసించే ఈ భద్రాచలంలో, నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంత ప్రజలకు డాక్టర్ కోటిరెడ్డి  గత 12 సంవత్సరాలుగా వేలాది మంది రోగులకు నాణ్యమైన వైద్యం అందించి ప్రజల గుబడెల్లో నిలిచారు. ఈ ఘనత ఒక్క డాక్టర్ కోటిరెడ్డి కే దక్కుతుంది" అని కొనియాడారు. ఇంతటి మంచి పేరు తెచ్చిన కోటిరెడ్డి  తల్లిదండ్రులకు వక్తలు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేశారు.

అనంతరం, డాక్టర్ కోటిరెడ్డి  దంపతులను గజమాలతో, శాలువాతో ఘనంగా సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.

డా, కోటిరెడ్డి పదవీ విరమణ జీవితం సుఖసంతోషాలతో, ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి పదవి విరమణ చేయడం అనేది   సహజం అని, ఆ రామచంద్ర మహాప్రభువును ఆకాంక్షిస్తూ ఆయన ఆయురారోగ్యంలతో  కుటుంబ సభ్యులతో ఆనందంగా ఉండాలని పలువురు మనసారా కోరుకున్నారు...

ఈ కార్యక్రమం  భద్రాచలం రెడ్డి భవన్ కన్వీనర్ మందపాటి సుధాకర్ రెడ్డి, జుజ మెంబర్ బోగాల శ్రీనివాస్ రెడ్డి, ఆడిట్ మెంబర్ బి .వి. రమణా రెడ్డి, సభ్యులు క్వెస్ట్ రాజా రెడ్డి,మారం వెంకటేశ్వర రెడ్డి,అధ్యక్షతన నిర్వహించగా, ఈ కార్యక్రమంలో   బూసిరెడ్డి శంకర్ రెడ్డి,  గాదె మాధవ రెడ్డి, బిలిపెల్లి రంగారెడ్డి, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బి.వి. రమణా రెడ్డి, మోర్తాల సిద్ధారెడ్డి, రామకృష్ణ రెడ్డి, సిపిఎం పార్టీ బాల నర్సారెడ్డి, జక్కిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఉప్పాడ రామ్ ప్రసాద్ రెడ్డి, అన్నెం కోటి రెడ్డి, సూర్య  హాస్పటల్ జయచంద్రా రెడ్డి, శ్రీధర్ రెడ్డి, చైతన్య రెడ్డి,బి.ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షుడు సానికొమ్ము శంకర్ రెడ్డి

ప్రభుత్వఏరియా హాస్పిటల్ సుపెరిడెంట్ డా, రాజశేఖర్ రెడ్డి, డా, నరసింహ రెడ్డి, డా, శేషారెడ్డి, డా, యుగంధర్ రెడ్డి, డా, సుకృత, డా, నరసింహారెడ్డి,గీతా పావని, , డా, శ్రీకాంత్ రెడ్డి, డా, సాయి తేజ్ రెడ్డి దంపతులు,  పాల్గొని కోటిరెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేశారు..

## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** సోమవారంరోజు తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి , ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా వారి అధికారిక నివాసం అయిన మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ ప్రాంగణంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.  ఈకార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,అర్బన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ చల్లా నరసింహారెడ్డి తో కలిసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగినది ఈ పుట్టిన రోజు వేడుకలలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ, ఐ ఎన్ టి యు సి, లేబర్ సెల్ నాయకులు, నాయకురాలు నల్ల సంజీవ రెడ్డి,వీరమల్ల వీరేందర్ గౌడ్, వుయ్యూరు శ్రీదేవి, ముద్దంగుల తిరుపతి, మాదిరెడ్డి మోహన్ రెడ్డి, వుయ్యూరు రామారావు తదితరులు పాల్గొని వారికి గజమాల వేసి, శాలువాలతో సత్కరించి, పుష్ప గుచ్చం లు అందించి జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందజేసిన ఉప్పల వెంకటేష్

### మాజీ వార్డ్ సభ్యులు వలపు దాసు బాలరాజు గౌడ్





**కల్వకుర్తి అక్షిత ప్రతినిధి:** ఆమనగల్ మండలం ఆకు తోటపల్లి గ్రామానికి పొందిన కంబాలపల్లి వెంకయ్య అనారోగ్యం కారణంగా ఆదివారం ఉదయం 6:00 గంటలకు మరణించడం జరిగింది అలాగే అదే గ్రామానికి చెందిన  కంబాలపల్లి శ్రీశైలం హార్ట్ ఎటాక్ (గుండెపోటుతో ) సోమవారం మరణించడం జరిగింది ఇట్టి విషయాన్ని బిఆర్ఎస్ పార్టీ గ్రామ నాయకుల ద్వారా తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ అన్న మృతుల కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం కింద చెరొక 3,000చొప్పున ఇద్దరికీ 6000/- వేల రూపాయలు అందించడం జరిగింది. అలాగే గ్రామ బిఆర్ఎస్ పార్టీ మాజీ వార్డ్ సభ్యులు వలపుదాస్ బాలరాజు గౌడ్ మృతుల కుటుంబ సభ్యులకు 3,000 వేల చొప్పున ఇద్దరికీ 6000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు మొత్తం 12,000/- వేల రూపాయలు మృతుల కుటుంబ సభ్యులకు అంద చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు కలకొండ యాదగిరి మాదిగ ,ఊరడి శేఖర్ ,రాములు, సురేష్ ,మృతుని కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు పాల్గొనడం జరిగింది.

## మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి : సర్పంచ్ దున్నా శ్రీనివాస్



**నడిగూడెం, అక్షిత న్యూస్:** నర్సరీ లో మొక్కల పెంపకంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని నడిగూడెం గ్రామ సర్పంచ్ దున్నా శ్రీనివాస్ కోరారు. సోమవారం నడిగూడెం మండల కేంద్రంలోని నర్సరి ని ఎంపీఓ ఆంజనేయులతో కలసి నర్సరిని పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి  వన సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని కోరారు. ఎంపీఓ  మాట్లాడుతూ మొక్కలు నాటే ప్రాంతాలను ముందస్తుగా గుర్తించాలని ఫీల్డ్ అసిస్టెంట్ కు సూచించారు. నర్సరీ నిర్వహణపై సంతృప్తి వ్యక్తపరచి నర్సరీ సేవకురాలు శ్రీలక్ష్మిని అభినందించారు. వారి వెంట పంచాయతీ కార్యదర్శి యలక ఉమారాణి, ఫీల్డ్ అసిస్టెంట్ పద్మ  ఉన్నారు.

# జిల్లా అభివృద్ధే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

## రెవెన్యూ శాఖ పనితీరుపై కలెక్టర్ సమీక్ష

## పెండింగ్ దరఖాస్తులు, అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి



**ములుగు, అక్షిత న్యూస్:** జిల్లా అభివృద్ధి, ప్రజా సేవల సమర్థ అమలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలని, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టర్ తన ఛాంబర్‌లో రెవెన్యూ అధికారులతో భూ భారతి, భూ సేకరణ, రామచంద్రపురం భూముల రీ-సర్వే, మీసేవ ధ్రువీకరణ పత్రాల మంజూరు, స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తదితర అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా భూ భారతి కార్యక్రమం అమలు పురోగతి, భూ రికార్డుల పరిశీలన, ప్రజల నుంచి అందిన దరఖాస్తుల పరిష్కారంపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ అవసరాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన భూముల సేకరణను నిబంధనల ప్రకారం వేగవంతంగా పూర్తి చేయాలని సూచించారు. రామచంద్రపురం భూముల రీ-సర్వే అంశంపై మాట్లాడుతూ, పెండింగ్‌లో ఉన్న భూ వివాదాలు, సర్వే ప్రక్రియలను త్వరగా పూర్తిచేసి భూ యజమానులకు స్పష్టమైన హక్కులు కల్పించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

మీసేవ ధ్రువీకరణ పత్రాల కోసం ప్రజలు సమర్పించిన దరఖాస్తులు ఎక్కువకాలం పెండింగ్‌లో ఉండకూడదని, నిర్దిష్ట గడువులో సేవలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ కార్యక్రమం అమలుపై సమీక్షిస్తూ, క్షేత్రస్థాయిలో సమగ్రంగా వివరాలు నమోదు చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు.

జిల్లా అభివృద్ధి, భూ సమస్యల పరిష్కారం, ప్రజా సేవల అమలులో శాఖల మధ్య సమన్వయం పెంపొందించి పెండింగ్ సమస్యలు లేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఆర్డీవో కృష్ణవేణి, డీఆర్ఓ రవికుమార్, కలెక్టరేట్ ఏఓ రాజ్‌కుమార్, పర్యవేక్షకులు మంజుల, మహేష్‌బాబు, అన్ని మండలాల తహసీల్దార్లు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను పెండింగ్‌లో పెట్టొద్దు

## అదనపు కలెక్టర్ భాస్కర్ రావు



**యాదాద్రి భువనగిరి/అక్షిత బ్యూరో:** ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్ లేకుండా సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు అన్నారు.సోమవారం రోజున కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కరరావు,రెవెన్యూ అదనపు కలెక్టర్ వెంకా రెడ్డి , వివిధ ప్రాంతాల ప్రజల నుండి వచ్చిన 75 అర్జీలను స్వీకరించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులు పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 49, ఉపాధి కల్పన 4, సర్వే ల్యాండ్ 4, హౌసింగ్ 4, జిల్లా పరిషత్ 4, విద్య శాఖ 2 , గ్రామీణ అభివృద్ధి 2, పంచాయతీ 2, సంక్షేమ శాఖ, సివిల్ సప్లై , అటవీ , ఎస్సీ వెల్ఫేర్ శాఖలకు ఒక్కటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జయమ్మ , జడ్పీ సీఈవో శోభారాణి ,జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి ,ఆర్డీవో కృష్ణారెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో ఘనంగా డిప్యూటీ సీఎం పుట్టినరోజు వేడుకలు



**భద్రాచలం అక్షిత న్యూస్:** భద్రాచలం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో స్థానిక ఎమ్మెల్యే డా,తెల్లం వెంకట్రావు ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు ఘనముగా నిర్వహించారు. ... ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఎమ్మెల్యే తెల్లం తెలంగాణ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క కి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలోపార్టీ నాయకులు, కార్యకర్తలు మిఠాయిలు పంచి ఒకరికి ఒకరు తినిపించుకొని డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క కు శుభాకాంక్షలు తెలియజేస్తూ సంబరాలు జరుపుకున్నారు..

అనంతరం, ఎమ్మెల్యే మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కృషి ఎంతో ఉందని ఆయన అన్నారు.. రాష్ట్రాన్ని అభివృద్ధి దిశలో నడిపించడానికి మరింత కృషి చేయాలని ఆయన కోరారు..

ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, రత్నం రమాకాంత్,నర్రా రాము భీమవరపు వెంకటరెడ్డి, తాళ్ళపల్లి రమేష్ గౌడ్, బండారు నాగేశ్వరరావు, అరకెళ్ల తిరుపతి, మామిడి పుల్లారావు, రసమళ్ళ రాము,యూత్ నాయకులు గాడి విజయ్,జమిర్, మహిళలు తదితరులు పాల్గొన్నారు...

# జర్నలిస్టుల పిల్లలకు 50% ఫీజు రాయితీ కల్పించాలి: కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) వినతి



**అక్షిత బ్యూరో జయశంకర్ భూపాలపల్లి:** జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థల్లో 50 శాతం ఫీజు రాయితీ కల్పించాలని తెలంగాణ స్టేట్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా కమిటీ డిమాండ్ చేసింది.

సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్‌తో పాటు జిల్లా విద్యాశాఖ అధికారికి యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్షులు క్యాతం సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామంతుల శ్యామ్, హెల్త్ కమిటీ సభ్యుడు సామల శ్రీనివాస్, చిన్న పత్రికల సంఘం అధ్యక్షులు కుసుమ చంద్రశేఖర్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ప్రత్యేక విధానాన్ని రూపకల్పన చేయాలని ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ.. సమాజంలో ప్రజా సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తూ, సమాచార వారధులుగా జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. రాత్రింబవళ్లు సమాజం కోసం శ్రమిస్తున్న జర్నలిస్టుల కుటుంబాలు ప్రస్తుతం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల్లో ఫీజులు భారీగా పెరిగిపోయాయని, జిల్లాల్లో పనిచేసే విలేకరుల ఆదాయం చాలా పరిమితంగా ఉండటంతో తమ పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడం వారికి భారంగా మారిందని, జర్నలిస్టుల నిరంతర సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి పిల్లల చదువుల కోసం కనీసం 50 శాతం ఫీజు రాయితీ లభించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, జర్నలిస్టుల పిల్లల విద్యాభివృద్ధి కోసం ఒక ప్రత్యేక పాలసీని రూపకల్పన చేయాలని జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం తక్షణమే స్పందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు విజయ్, సుధాకర్, రామారావు, సుమన్, పవన్ లతో పాటు పలువురు విలేకరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ద్వారా ఉచితంగా 14 రకాల నిత్యవసర సరుకులు అందించాలి




**భద్రాచలం అక్షిత న్యూస్:** పేదలందరికీ ఉచితంగా 14 రకాల నిత్యవసర వస్తువులను రేషన్ షాపుల ద్వారా అందించాలని ఐద్వా భద్రాచలం పట్టణ కార్యదర్శి డిసీతలక్ష్మి డిమాండ్ చేశారు. రోజు రోజుకి పెరిగిపోతున్న నిత్యవసర వస్తువుల ధరలపై భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి డి సీతాలక్ష్మి మాట్లాడుతూ, పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు అమాంతం పెంచేశారని, ఆ ప్రభావంతో అన్ని రకాల నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశానికి అంటుతున్నాయని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రజల ఆదాయం పెరగటం లేదని, వేతనాలు పెరగక నిత్యాసరా వస్తువులు తో సహా కూరగాయల ధరలు సైతం మండిపోవడంతో పేదవాడి పూట గడవటం కష్టంగా మారిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. పేదలను ఉద్ధరిస్తున్నామని ఊక దంపుడు ఉపన్యాసాలు చెప్పే మోదీ సర్కార్ తన 12 ఏళ్ల పదవీకాలంలో ప్రతి వస్తువుపై 1200 సార్లు ధరలు పెంచారని ఆరోపించారు. రాష్ట్ర పాలకులు సైతం కేంద్ర బాటలను ఉపయోగిస్తూ పేదోల ఆర్థిక పరిస్థితులను గాలికి వదిలేసి సంక్షేమం పేపర్లకే పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రానున్న వర్షాకాలన్ని దృష్టిలో పెట్టుకొని పేదలకు 12 రకాల నిత్యవసర వస్తువులు ఉచితంగా రేషన్ షాపుల ద్వారా అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో నాదెండ్ల లీలావతి, జీవనజ్యోతి,ఎం, సుబ్బలక్ష్మి, ఉస్తేల జ్యోతి, పూర్ణ సీత తదితరులు పాల్గొన్నారు..